క్లుప్తంగా

బెటాలియన్‌లో కవయిత్రి మొల్లమాంబ జయంతి

మంగళగిరి: పట్టణంలోని 6వ ఏపీ ఎస్పీ బెటాలియన్‌లో బుధవారం ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి నిర్వహించారు. కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ చిత్రపటానికి బెటాలియన్ కమాండెంట్ వి.రత్న పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కవయిత్రి మొల్ల రచించిన మొల్ల రామాయణం ఎంతో ప్రసిద్ధి చెందిందని కొనియాడారు. మొల్ల జయంతిని ప్రభుత్వం రాష్ట్ర ఉత్సవంగా చేయాలని నిర్ణయించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ సీవీపీ రామకృష్ణ, అసిస్టెంట్ కమాండెంట్ టి.రవి, అధికారులు ఎ.శ్రీనివాసరావు, డాక్టర్ గౌతమి, డాక్టర్ భాస్కరరావు పాల్గొన్నారు.

నేడు కిడ్నీ సంరక్షణపై అవగాహన

మంగళగిరి: బీపీ, షుగర్ వ్యాధి గ్రస్తులు కిడ్నీ వ్యాధికి గురికాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పట్టణంలోని గణపతి నగర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం హెల్త్ సెంటర్‌లో నిర్వహించే అవగాహన కార్యక్రమానికి నెఫ్రాలజిస్టు డాక్టర్ రామకృష్ణ, నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ రవికిరణ్, నోడల్ ఆఫీసర్ డాక్టర్ విజయలక్ష్మి హాజరై అవగాహన కల్పిస్తారని తెలిపారు.

అర్చక శిక్షణ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

తాడేపల్లిరూరల్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో అర్చక ట్రెనింగ్ అకాడమీ అర్చక పరీక్షలను నిర్వహించనున్నట్లు అకాడమీ ప్రతినిధులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 30 నుంచి ఏప్రిల్ 30వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా పరీక్షలకు అప్లికేషన్లు స్వీకరిస్తామని, మే 10 వరకు ఆలస్య రుసుముతో అప్లికేషన్లు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఏప్రిల్ 30వ తేదీ లోపు అభ్యర్థుల అన్ని వివరాలు స్క్రూట్నీ చేయడం జరుగుతుందని తెలిపారు. జులై 13, 14వ తేదీలలో పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అర్చక ట్రైనింగ్ అకాడమి యూట్యూబ్ చానల్ ద్వారా అర్చక పరీక్షల సంస్కృత పాఠ్యాంశాలు బోధించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

నేడు ప్రత్యేక పూజలు

తాడేపల్లిరూరల్ : మంగళగిరి నియోజకవర్గంలో మూడవసారి వైఎస్సార్ సీపీ అభ్యర్థి గెలుపును కాంక్షిస్తూ నేడు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ పట్టణ, రూరల్ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల స్వామి రెడ్డి, అమరా నాగయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం సీతానగరం శ్రీ కోదండ రామాలయంలో ఉన్న పెద్ద ఆంజనేయస్వామి దేవస్థానంలో వైఎస్సార్ సీపీ సమన్వయకర్త మురుగుడు లావణ్య, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు. తాడేపల్లి పట్టణ, రూరల్ పరిధిలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని తెలిపారు.

కుట్టు మెషీన్ల పంపిణీ



తాడేపల్లిరూరల్ : వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు బుర్రముక్కు వేణుగోపాల స్వామిరెడ్డి ఆధ్వర్యంలో మహానాడు, నులక పేటలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేశారు. శిక్షణ పొందిన మహిళలకు బుధవారం కుట్టు మెషీన్లు అందజేశారు. ఈ సందర్భంగా జేసీఎస్ జిల్లా కో–ఆర్డినేటర్ ఈదులమూడి డేవిడ్ రాజు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేందుకు కుట్టు శిక్షణ ఇచ్చి, 75 మంది మహిళలకు రూ.5 లక్షలు విలువ చేసే కుట్టు మెషీన్లు అందజేశామని తెలిపారు. మహిళలకు కుట్టు మిషన్‌లో శిక్షణ ఇచ్చిన దార్ల హేమ పద్మజకు, లక్ష్మీ దుర్గకు వేణుగోపాల స్వామిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కేవీఆర్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు కళ్ళం రాజశేఖరరెడ్డి, మంగళగిరి నియోజకవర్గ జేసీఎస్ కన్వీనర్ మున్నంగి వివేకానందరెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ కన్వీనర్ మేడ వెంకటేశ్వరరావు, తాడేపల్లి అధ్యక్షుడు దుర్గారావు, మహిళా కన్వీనర్ అప్పికట్ల సంపూర్ణ పార్వతీ తదితరులు పాల్గొన్నారు.

ఐసీయూలో అన్నిరకాల వైద్య పరీక్షలు

గుంటూరు మెడికల్: గుంటూరు జీజీహెచ్‌లో నూతనంగా నిర్మించిన ఐసీయూలో రోగులకు అవసరమైన అన్ని రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉంచుతామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్ తెలిపారు. బుధవారం ఐసీయూ విభాగాన్ని ఆయన తనిఖీ చేశారు. పలు వ్యాధి నిర్ధారణ పరీక్షల కోసం రోగులను వారి సహాయకులు వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఉండే గదుల వద్దకు తీసుకెళ్లడం గమనించారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ.. వైద్య పరీక్షలన్నీ ఐసీయూలోనే అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈసీజీ వైద్య పరికరం ప్రత్యేకంగా ఐసీయూలో ఏర్పాటు చేస్తున్నాని చెప్పారు. ఈ కార్యక్రమంలో సివిల్ సర్జన్ ఆర్‌ఎంఓ డాక్టర్ బత్తుల వెంకట సతీష్‌కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ కె.ఆశ సజని, అడ్మినిస్ట్రేటర్ బి.ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

వైద్య రంగంపై ప్రత్యేక దృష్టి

ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆర్కే



వృద్ధురాలి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు

తాడేపల్లిరూరల్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య రంగంపై ప్రత్యేక దృష్టి సారించారని, జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో ప్రతి సచివాలయం పరిధిలో వైద్య సేవలు అందిస్తున్నారని ఎథిక్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం బ్రహ్మానందపురంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష–2 కార్యక్రమాన్ని వారు సందర్శించారు. ఎమ్మెల్యే ఆర్కే రక్త, షుగర్ టెస్టులు చేయించుకున్నారు. ఎమ్మెల్సీ మురుగుగు హనుమంతరావు డాక్టర్ మానస, కంటి వైద్యులు కరుణ, డాక్టర్ అనూష, డాక్టర్ కార్తీకలతో కలసి ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేశారు. ఆరోగ్య పరీక్షలు చేయించుకున్న వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడారు. ఈ శిబిరంలో 400 మంది పాల్గొనగా 350 మందికి రక్త పరీక్షలు, 15 మందికి ఈసీజీ తీసారని తెలిపారు. నలుగురిని శస్త్ర చికిత్స నిమిత్తం ఆరోగ్య శ్రీ ద్వారా ఆసుపత్రికి రెఫర్ చేశారని వివరించారు. మంగళగిరి, తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో ప్రతిరోజూ 100 నుంచి 150 వరకు ఓపీ నమోదవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు బుర్రముక్కు వేణుగోపాల స్వామిరెడ్డి, జేసీఎస్ జిల్లా కో–ఆర్డినేటర్ ఈదులమూడి డేవిడ్ రాజు, తాడేపల్లి పట్టణ జేసీఎస్ కన్వీనర్ రామకృష్ణారెడ్డి, గాలయ్య, ఏసుబాబు, ప్రకాష్, దాసు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

తాడేపల్లిరూరల్ : బ్రహ్మానందపురం కేసీ వర్క్స్ హై స్కూల్‌లో బుధవారం మధ్యాహ్నం భోజనాన్ని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి పరిశీలించారు. అక్షయపాత్ర ద్వారా సరఫరా అవుతున్న భోజనాన్ని రుచి చూశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. జగనన్న గోరుముద్ద పథకంలో ఎలాంటి భోజనం పెడుతున్నారు, రుచిగా ఉందా అని అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. మాజీ కౌన్సిలర్ దర్శి విజయశ్రీ ఉన్నారు.

ప్రజల దాహార్తి తీర్చేందుకు బోర్ల ఏర్పాటు

ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ సమన్వయకర్త మేకతోటి సుచరిత



భూమి పూజా కార్యక్రమంలో పాల్గొన్న మేకతోటి సుచరిత

ఫిరంగిపురం: ప్రజల దాహార్తి తీర్చేందుకు నూతన బోర్లు వేస్తున్నట్లు ఎమ్మెల్యే, తాడికొండ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త మేకతోటి సుచరిత అన్నారు. మండల కేంద్రంలోని మంచినీటి కోనేరు వద్ద బుధవారం ప్రభుత్వ నిధులతో నాలుగు బోర్లు ఏర్పాటుకు ఆమె భూమి పూజ చేశారు. వేసవికి ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా బోర్లు ఏర్పాటు చేసి, తాగునీరు అందిస్తామని సుచరిత చెప్పారు. ప్రజల అవసరాలు గుర్తించి పనిచేసేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని స్పష్టం చేశారు. సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే.. వాటిని పరిష్కరిస్తానన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజల బాధలు, కష్టాలు తొలగించేందుకు ఎప్పుడూ కృషి చేస్తున్నట్లు తెలిపారు. జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ, పార్టీ మండలాధ్యక్షుడు శివరామిరెడ్డి, కె.చిన్నప్పరెడ్డి, మేడాబాబు, చిట్టా అంజిరెడ్డి, బి.అంజిరెడ్డి, జి.చంద్రం, పి.మరియబాబు, వై. యల్లారెడ్డి, వై.శ్రీనివాసరెడ్డి, డి.నరేంద్ర కుమార్, డి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ఫిరంగిపురం: రాష్ట్రంలో దళారులతో పనిలేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందాయని మచిలీపట్నం పోర్టు డైరెక్టర్ మేకతోటి దయాసాగర్ అన్నారు. పొనుగుపాడులో ప్రభుత్వ నిధులు రూ.61 లక్షలతో నిర్మిస్తున్న ఆర్ అండ్ బీ రోడ్డుకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. రోడ్డు దుస్థితిని గ్రామ నాయకులు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత దృష్టికి తీసుకురావడంతో.. ప్రభుత్వ నిధులు కేటాయించినట్లు తెలిపారు. ప్రజల కష్టాలు చెప్పిన వెంటనే నూతన రోడ్డు నిర్మాణానికి సీఎం వైఎస్ జగన్ నిధులు మంజూరు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ, పార్టీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి, చిట్టా అంజిరెడ్డి, జి.చంద్రం, సర్పంచ్ పి.మధుసూదనరావు, ఎంపీటీసీ లక్ష్మయ్య, గేరా కోటేశ్వరరావు, సేవానాగరాజు, మేశం జోజిబాబు, ప్రభాకర్, మస్తాన్‌వలి, జె. రవి, కె.జగన్నాథం, నాగరత్నం, ఎస్.జేమ్స్, కె.అప్పిరెడ్డి, ఖాజావలి, బి.అంజిరెడ్డి, రామమోహన్‌రెడ్డి, టి.కృష్ణ, సుబాని పాల్గొన్నారు.

చెట్టును ఢీకొన్న వ్యాను.. వ్యాపారి మృతి



మృతదేహాన్ని బయటకు తీయిస్తున్న ఎస్‌ఐ

ఫిరంగిపురం: ప్రమాదవశాత్తు చెట్టును మినీ వ్యాను ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన మండలంలోని వేములూరిపాడు గ్రామ శివారులో బుధవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడకు చెందిన చుట్టల వ్యాపారి మహ్మద్ రియాజ్ బాష (46) వ్యాపారం నిమిత్తం వినుకొండ ప్రాంతానికి వెళ్లి.. తిరిగి వస్తున్నాడు. మండలంలోని వేములూరిపాడు గ్రామ శివారు వద్దకు రాగానే ప్రమాదవ శాత్తు వ్యాను అదుపు తప్పి చెట్టును ఢీకొంది. దీంతో రియాజ్ బాష అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎస్‌ఐ వీరనారాయణ ఘటనా స్థలానికి చేరుకుని విరాలు నమోదు చేసుకున్నారు. వ్యాన్‌లోని మృతదేహాన్ని బయటకు తీయించి, జీజీహెచ్ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే సుచరిత



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సుచరిత

తాడికొండ: ఏపీలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన కొనసాగుతోందని ఎమ్మెల్యే సుచరిత అన్నారు. తాడికొండ రావిచెట్టు సెంటర్ నుంచి జయభారత్ కాలనీ ప్రారంభం వరకు రూ.60 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఆమె బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి హామీ నిధులతో నెల రోజుల్లో రోడ్డును పూర్తి చేయడం అభినందనీయమన్నారు. గుత్తేదారు ఆళ్ల శ్రీనివాసరెడ్డిని అభినందించారు. గ్రామంలో చిన్నపాటి సమస్యలను కూడా త్వరలో పరిష్కారిస్తానని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు సజావుగా చేరాలంటే మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సర్పంచ్ తోకల సరోజినీ, మార్కెట్ యార్డు చైర్మన్ చిమటా పూర్ణచంద్రరావు, వైస్ ఎంపీపీ రెడ్డి త్రివేణి, ఉప సర్పంచ్ వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బొర్రా వెంకటేశ్వర రెడ్డి, మాజీ యార్డు ఉపాధ్యక్షుడు భీమవరపు బ్రహ్మారెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ దాసరి రాజు తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి అందజేత



తాడేపల్లిరూరల్ : దుగ్గిరాల మండల పరిధిలోని ఈమని ప్రభుత్వ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు ఏడుకొండలు బుధవారం అందజేశారు. హెచ్‌ఎం ఎస్ ఝాన్సీవాణి మాట్లాడుతూ కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. నారా కోడూరు పాఠశాల హెచ్‌ఎం ఏడుకొండలు సీసీఈ విధానంలో అడిగే ప్రశ్నలపై వివరించారు. 76 మంది విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో లోకం పూర్ణచంద్రరావు, ఉపాధ్యాయులు సూరగాని ప్రకాష్‌రావు, అప్పారావు, శిరీష, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చిక్కినట్లే చిక్కి..

మంగళగిరి: పట్టుకునేలోపు దొంగ పరారైన ఘటన బుధవారం పట్టణంలో చోటుచేసుకుంది. బాధితుడు విశ్రాంత కానిస్టేబుల్ ఆంజనేయులు వివరాల మేరకు.. ఈ నెల 3న మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై నుంచి పడబోతుండగా.. పక్కనే ఉన్న ఆంజనేయులు వారిని కాపాడే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో అతని జేబులోని సెల్‌ఫోన్ లాక్కుని ఆ యువకులు పరారయ్యారు. బుధవారం ఆంజనేయులు తన స్నేహితులతో కలిసి ఆటో నగర్‌లో వాకింగ్ చేస్తుండగా నిందితుల కనిపించడంతో స్నేహితులకు సమాచారం ఇచ్చాడు. దొంగలను పట్టుకునేందుకు ప్రయత్నించగా వారు పరారయ్యారని తెలిపారు.

మట్టి ఖర్చులు అందజేత



తాడేపల్లిరూరల్ : తాడేపల్లి రూరల్‌లోని వడ్డేశ్వరంలో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి వైఎస్సార్ బీమా పథకం కింద మట్టి ఖర్చుల నిమిత్తం బుధవారం వడ్డేశ్వరం సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రియదర్శిని, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ నాయకులు కత్తిక మల్లికార్జునరావు నగదును అందజేశారు. మృతి చెందిన శృంగారపాటి కోటేశ్వరరావు కుటుంబ సభ్యులకు రూ.10 వేలు అందజేసినట్లు తెలిపారు. వైఎస్సార్ సీపీ వడ్డేశ్వరం అధ్యక్షుడు గొడవర్తి శ్రీనివాసరావు, మైనార్టీ సెల్ నాయకులు మీరాషా, సచివాలయ సిబ్బంది తదితరులున్నారు.

ట్రెడ్‌మిల్ కొనుగోలుకు విరాళం

గుంటూరు మెడికల్: గుంటూరు జీజీహెచ్ కార్డియాలజీ వైద్య విభాగంలో ట్రెడ్‌మిల్ కొనుగోలు చేసేందుకు కేర్ డెంటల్ కళాశాల చైర్మన్ డాక్టర్ రసూల్ బుధవారం రూ.2.50లక్షల చెక్కును ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ట్రెడ్ మిల్ వైద్య పరికరం పరికరం కొనుగోలుకు అవసరమైన మరో రూ.లక్షను కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ నాతాని శ్రీక్రాంత్ ఇచ్చారని తెలిపారు. జూనియర్ అసిస్టెంట్ నాగరాజు పాల్గొన్నారు.

మహిళల్లో సర్వైకల్ క్యాన్సర్ ముప్పు



డాక్టర్ హర్షదీప్తిని సత్కరిస్తున్న అధ్యాపకురాలు

మోతడక(తాడికొండ): మహిళల్లో వచ్చే క్యాన్సర్‌లో నాల్గొవ వంతు సర్వైకల్ క్యాన్సర్ ఉందని అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన ప్రముఖ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ హర్షదీప్తి తెలిపారు. బుధవారం మోతడక చలపతి ఇంజినీరింగ్ కళాశాలలో బ్రెస్ట్ అండ్ సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సర్వైకల్ క్యాన్సర్‌ను క్రమం తప్పకుండా స్క్రీనింగ్, క్రమ పద్ధతిలో వైద్యుల సలహాల ద్వారా నివారించవచ్చన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్యాన్సర్ కారకాలు, రిస్క్ ఫ్యాక్టర్స్, నివారణా పద్ధతులపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె.కిరణ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.నాగశ్రీనివాసరావు, ఉమెన్ ఎంపవర్‌మెంట్ కో–ఆర్డినేటర్ డాక్టర్ తులసీ రాణి, ఏఐ శాఖాధిపతి శాంతి ప్రియ, ప్రోగ్రాం ఆర్గనైజర్ డి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రోజూ మహిళలకు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్



వైద్యులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేస్తున్న డాక్టర్ కిరణ్‌కుమార్

గుంటూరు మెడికల్: ప్రభుత్వ ఆసుపత్రి నాట్కో సెంటర్‌లో ప్రతి రోజూ మహిళా ఉద్యోగులతో పాటు సాధారణ మహిళలకు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్ తెలిపారు. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రి నాట్కో సెంటర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులకు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేసి, వైద్యం అందించిన క్యాన్సర్ విభాగం వైద్యులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. డీఎంఈ ఆదేశాల మేరకు ఈ నెల 1 నుంచి 8వ తేదీ వరకు సుమారు 300 మంది మహిళా ఉద్యోగులకు స్క్రీనింగ్ పరీక్షలు చేసినట్లు వెల్లడించారు. ఈ పరీక్షలో అనుమానం ఉన్న ఉద్యోగులకు కూడా నిర్ధారణ పరీక్షలు చేశామన్నారు. రాబోయే రోజుల్లో ప్రివెంటివ్ ఆంకాలజి విభాగాన్ని బలోపేతం చేస్తున్నామని తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని దత్తత తీసుకున్న మండలాల్లో ప్రతి నెల క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు కూడా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ దుర్గ ప్రసాద్, డాక్టర్ పి.వి.శివరామకృష్ణ, డాక్టర్ జాహ్నవి, డాక్టర్ అరుణ, డాక్టర్ ఉమా, పీజీ వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్య రంగంలో ల్యాబ్ టెక్నీషియన్ల పాత్ర వెలకట్టలేనిది



కె.బాలకృష్ణ, ఎ.బలవాణిలను సన్మానిస్తున్న అసోసియేషన్ నాయకులు

గుంటూరు మెడికల్: వ్యాధి నిర్ధారణలో ల్యాబ్ టెక్నీషియన్లు కీలక పాత్ర వహించి, వైద్యం సక్రమంగా అందేలా వారికి నివేదికల ద్వారా తోడ్పాటు అందిస్తున్నారని గుంటూరు జిల్లా ల్యాబ్ అండ్ ఎక్సరే ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనం సంజీవరెడ్డి అన్నారు. బుధవారం ప్రపంచ ల్యాబ్ టెక్నీషియన్ డే ను పురస్కరించుకొని స్థానిక లక్ష్మీపురంలోని అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో ఆదర్శ ల్యాబ్ టెక్నీషియన్లకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన ఆనం సంజీవరెడ్డి మాట్లాడుతూ నగరంలో 50 ఏళ్లుగా ఈ రంగంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వైద్య వృత్తిలో చాలామంది టెక్నీషియన్‌లకు శిక్షణ ఇచ్చారన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తులలో ముఖ్యమైన భారతి ఎక్సరే యజమాని కె.బాలకృష్ణ, బాల సుధా డయాగ్నస్టిక్స్ సెంటర్ యజమాని ఆనం బాలవాణిలను అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులు ఘనంగా సన్మానించారు. ఐరా ల్యాబ్ అధినేత తాడే కోరు శ్రీహరి బాబు మాట్లాడుతూ సాంకేతికతో ఎప్పటికప్పుడు వైద్యులకు, ప్రజలకు అందించే సేవలు వెలకట్టలేనివన్నారు. కార్యక్రమంలో సిటీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.వెంకటలక్ష్మణ్, కార్యదర్శి శ్రీనివాసరావు, కోశాధికారి ఎస్.వెంకట రమణారావు, సహాయ కార్యదర్శి కే. బాలు, సభ్యులు మస్తాన్, నాగరాజు, సురేష్, బాబ్జి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

‘ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్’కు ఉజ్వల భవిష్యత్తు

చేబ్రోలు: భవిష్యత్‌లో ప్రపంచమంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మయం కానుందని యూఎస్ఏలోని అరిజోనా స్టేట్ యూనివర్సిటీ మెకానికల్ అండ్ ఏరో స్పేస్ ఇంజినీరింగ్ అసిస్టెంట్ డీన్ ప్రొఫెసర్ పాట్రిక్ ఫెలాన్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో ‘ది ఫ్యూచర్ ఆఫ్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ ఇంజినీరింగ్ ఎట్ అరిజోనా స్టేట్ యూనివర్సిటీ’ అనే అంశంపై ప్రత్యేక అతిథి ఉపన్యాస కార్యక్రమం బుధవారం జరిగింది. డీన్ ప్రొఫెసర్ పాట్రిక్ ఫెలాన్ మాట్లాడుతూ ప్రస్తుతం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ స్కిల్స్ ఉంటేనే సంస్థలు అభ్యర్థుల వైపు చూసే పరిస్థితి ఉందన్నారు. సమీప భవిష్యత్‌లో ప్రపంచమంతా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ చుట్టూ తిరుగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ మార్కెటింగ్ సామర్థ్యాన్ని పెంపొందించడంతో పాటు వినియోగదారుల మనోభావాలను, వారి కొనుగోలు అలవాట్లను ముందే ట్రాక్ చేసి సంస్థలకు అందజేస్తుందన్నారు. ట్రాన్స్‌ఫర్ రిక్రూట్‌మెంట్ అసోసియేట్ డైరెక్టర్ చెస్టర్ హెండర్సన్, రోషన్ లాలన్, వీసీ పీ.నాగభూషణ్ పాల్గొన్నారు.

కేఎల్‌యూలో అరిజోనా స్టేట్ యూనివర్శిటీ ప్రతినిధులు



ప్రొఫెసర్ పాట్రిక్ పాట్ ఫెలన్‌ను సత్కరిస్తున్న డీన్ డాక్టర్ ఎం.కిషోర్‌బాబు

తాడేపల్లిరూరల్ : తాడేపల్లి రూరల్ వడ్డేశ్వరంలోని కేఎల్ యూనివర్సిటీని అరిజోనా స్టేట్ యూనివర్సిటీ మెకానికల్, ఏరో స్పేస్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ పాట్రిక్ పాట్ ఫెలన్ తన బృందంతో కలసి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వర్సిటీ అంతర్జాతీయ సంబంధాల డీన్ డాక్టర్ ఎం.కిషోర్‌బాబు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సదస్సులో ప్రొఫెసర్ ప్యాట్రిక్ పాట్ ఫెలన్ మాట్లాడారు. అరిజోనా స్టేట్ యూనివర్సిటీ మెకానికల్, ఏరో స్పేస్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్, డేటా సైన్స్, ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీపై సమాచారాన్ని కవర్ చేస్తుందన్నారు. డీన్ డాక్టర్ ఎం. కిషోర్‌బాబు మాట్లాడుతూ ప్రొఫెసర్ పాట్రిక్ పాట్ ఫెలన్, అసోసియేట్ డైరెక్టర్ చెస్టర్ హెండర్సన్‌లకు గ్రాడ్యుయేట్, ఇంటర్నేషనల్ ట్రాన్స్‌ఫర్ రిక్రూట్ మెంట్, అడ్మిషన్ సర్వీసుల్లో అనుభవం ఉందని చెప్పారు. వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రొ వీసీలు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, డైరెక్టర్ విజయ మారుతి పాల్గొన్నారు.

రూ.11 లక్షల సీఎంఆర్‌ఎఫ్ నగదు చెక్కులు పంపిణీ



నగదు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆర్కే, లావణ్య

మంగళగిరి: వైఎస్సార్ ఆరోగ్యశ్రీ అందుకోలేక పోయిన అనారోగ్య బాధితులను ఆదుకునేందుకే సీఎం రిలీఫ్ నిధులు అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో 16 మంది బాధితులకు రూ.11లక్షల నగదు చెక్కులను నియోజకవర్గ వైస్సార్ సీపీ సమన్వకర్త మురుగుడు లావణ్య, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమలతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మునగాల మల్లేశ్వరరావు, ఆకురాతి రాజేష్, ఈదులమూడి డేవిడ్ రాజు, దొంతిరెడ్డి రామకృష్ణారెడ్డి, సంకె సునీత, ఎండీ ఫిరోజ్, మల్లవరపు సుధారాణి పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం.. ఉపేక్షించేది లేదు

రౌడీ షీటర్లకు డీఎస్పీ అశోక్ గౌడ్ కౌన్సెలింగ్



రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న డీఎస్పీ అశోక్ గౌడ్

తాడికొండ: శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని తుళ్ళూరు డీఎస్పీ అశోక్ గౌడ్ హెచ్చరించారు. మండడంలోని డీఎస్పీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. వివాదాస్పద ఘటనల్లో పాల్గొన్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సాధారణ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా ఉపయోగించుకునేందుకు కేంద్ర బలగాల సహకారంతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలజడులు, దాడులకు ప్రేరేపించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు.

గీతాంజలి మరణానికి కారకులను శిక్షించాలి



కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సుచరిత

తాడికొండ: పేదింటి మహిళ గీతాంజలి మరణానికి కారకులైన టీడీపీ– జనసేన నాయకులను కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్యే, మాజీ హోం మంత్రి మేకతోటి సుచరిత కోరారు. గీతాంజలి ఆత్మహత్యకు కారకులను శిక్షించాలని కోరుతూ బుధవారం తాడికొండ రావిచెట్టు సెంటర్ నుంచి పోలీస్ స్టేషన్ ఎదుట ఉన్న అంబేడ్కర్ సర్కిల్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదింటి మహిళ గీతాంజలిపై సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా, చెప్పలేని పదాలతో ట్రోల్ చేసినపుడు ఆమె మనోభావాలు దెబ్బతిని, తట్టుకోలేక రైలు కిందపడి ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమని, ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనపై స్పందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కుటుంబంలోని ఇద్దరు చిన్న పాపలకు పెద్ద మనసుతో ఒక్కొక్కరికీ రూ.10 లక్షల సాయం అందించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోకల సరోజినీ, మార్కెట్ యార్డు చైర్మన్ చిమటా పూర్ణచంద్రరావు, వైస్ ఎంపీపీ రెడ్డి త్రివేణి, ఉప సర్పంచ్ ఉయ్యూరు వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బొర్రా వెంకటేశ్వర రెడ్డి పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలలో పారిశుద్ధ్యం

గుంటూరు ఎడ్యుకేషన్: ప్రభుత్వ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్–1 విభాగ ఆధ్వర్యంలో కేవీపీ కాలనీలో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. బుధవారం స్థానిక కేవీఆర్‌ఆర్డీ నగరపాలక సంస్థ ప్రాథమికోన్నత పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రం చేసి, మొక్కలు నాటారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమ నిర్వహణాధికారిణి ఎం. సంతోష్‌కుమారి మాట్లాడారు. మొక్కల సంరక్షణతో కాలుష్య నివారణకు తమవంతు పాత్ర పోషించాలన్నారు. అనంతరం చుట్టుగుంటలోని అమ్మ చారిటబుల్ ట్రస్ట్‌ను సందర్శించిన సంతోష్ కుమారి, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు అక్కడ ఆశ్రయం పొందుతున్న అనాథలు, వృద్ధులకు బస్తాల బియ్యం, కందిపప్పు, బిస్కెట్లు, వస్త్రాలు అందజేశారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25447 (మంగళగిరి)
7075167541 (తాడికొండ)
Office mail : sakshigntadvt@gmail.com